కాకి దయాకర్‌రెడ్డి సేవలు మరువలేనివి

- రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్‌లో కాకి దయాకర్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్, జనవరి 13 : తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ఎంపీపీ దివంగత కాకి దయాకర్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని మండల కేంద్రంలో శనివారం రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ప్రజా నాయకుడు కాకి దయాకర్‌రెడ్డి అన్నారు. ఎంతటి జఠిల సమస్యలైనా పరిష్కరించగల ధీశాలి అని కొనియాడారు. ఆరు గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నామన్న మంత్రి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో చెవిటి వెంకన్నయాదవ్, కాకి కృపాకర్‌రెడ్డి, జార్జిరెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి, వేనారెడ్డి, దామిడి రమేశ్‌రెడ్డి, కందాల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి, లక్ష్మి, అనూరాధ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సేవలు మరువలేనివి

ముగ్గుల పోటీల విజేతకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

- ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, జనవరి 13 : సమాజంలో ఆర్య వైశ్యుల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. మండల కేంద్రంలో ఆర్య వైశ్యులకు చెందిన స్థలం చుట్టూ ప్రహరీకి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనూరాధకిషన్‌రావు, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఓరుగంటి సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు ఈగ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి వెంకన్న, హెచ్ఎం యాకయ్య పాల్గొన్నారు.

ఉప్పల మల్సూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

- సీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకన్న

సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

మోతె, జనవరి 13 : సూర్యాపేట తొలి ఎమ్మెల్యే ఉప్పల మల్సూర్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు సీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న తెలిపారు. శనివారం మండలంలోని సిరికొండలో నిర్వహించిన మల్సూర్ 25వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. మల్సూర్ కుటుంబానికి 25 ఏండ్ల నుంచి సొంత ఇల్లు లేదని, పూరి గుడిసెలో నివసిస్తూ కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మల్సూర్ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, సర్పంచ్‌గా 20 ఏండ్లు రాజకీయంగా సేవలందించినట్లు కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ట్యాంక్‌బండ్‌పై మల్సూర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మల్సూర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, కాంపాటి శ్రీను, నందిగామరెడ్డి, నూకల ఉపేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, వేల్పుల విజయ్, మన్సూర్ కుమార్తె కొమరమ్మ, పూలమ్మ, యశోద, నాగలక్ష్మి పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్

గరిడేపల్లి, జనవరి 13 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న పరిశ్రమలను మూసేస్తూ బడా పారిశ్రామికవేత్తలకు వాటిని అప్పజెప్పుతుందన్నారు. సమావేశంలో నాయకులు కృష్ణారెడ్డి, వీరారెడ్డి, సీతారాములు, బాలయ్య, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో 340 Sq.yards, East Facing ప్లాట్ అమ్మబడును. గ్రామపంచాయతీ దృవీకరణ ఉంది. కావలసినవారు సంప్ర: సి.హెచ్. ఫణికుమార్ రెడ్డి, ఫోన్: 9573755622 / 9959055622.
NT-314396

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయం, గ్రామ పంచాయతీ, మండల కేంద్రాలు

సల్లగూండ : 9182777626 | సల్లగూండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | ఘటకేసర్ : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | కోదాడ : 9182777638

క్రీడలతో స్నేహభావం పెంపు

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్ : లింగగిరిలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 13 : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లింగగిరిలో గ్రామ యువత ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలు, రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. యువతలోని నైపుణ్యం వెలికి తీయడానికి క్రీడా పోటీలు ఎంతోగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ హఫీజా నిజాముద్దీన్, మండల నాయకులు చక్ర వీరారెడ్డి, గోపిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ కోసం వినతి

గరిడేపల్లి : రోడ్డు విస్తరణ పనుల ముగింపునకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వెలిదండ గ్రామవాసులు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి నేరేడుచర్ల పట్టణంలో వినతి పత్రం అందజేశారు. మండలంలోని కీతవారిగూడెం నుంచి వెలిదండ మీదుగా మునగాల వరకు 18 కిలోమీటర్ల దూరం రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. అందులో 13.6 కిలోమీటర్ల మేర పనులు ముగిశాయి. కేవలం 4.4 కిలోమీటర్ల దూరం మాత్రమే మిగిలి ఉన్నందున నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే తిమ్మారెడ్డి వద్ద వాగుపై, మునగాల లిఫ్ట్ ఇరిగేషన్‌పై బ్రిడ్జిలు నిర్మిస్తే ఈ రోడ్డు గుండా ప్రయాణం సాఫీగా సాగుతుందని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో మేకల నాగేశ్వర్‌రావు, వీసాల నాగరాజు, వెలుగూరి నర్సింహారావు, ఆదూరి కోటయ్య, చెనగాని సాంబయ్య, వల్లపుదాసు రాజు, శ్రీనివాస్‌రెడ్డి, వీరరాఘవ రెడ్డి, పిచ్చిరెడ్డి ఉన్నారు.

పెరిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల : పెరిక సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి నేరేడుచర్లలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణాధ్యక్షులు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నూకల సందీప్ రెడ్డి, పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కటికం లక్ష్మీనారాయణ, పట్టణాధ్యక్షుడు కీతా భద్రయ్య, ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి జనార్ధన్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిగడాల సైదులు, ఉపాధ్యక్షుడు కీతన కనకారావు పాల్గొన్నారు.

విశ్రాంత డీఎల్‌పీఓకు నివాళి

కోదాడ రూరల్ : పట్టణంలోని 26వ వార్డులో శనివారం నిర్వహించిన విశ్రాంత డీఎల్‌పీఓ కొండపల్లి వాసుదేవరావు సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సమాజానికి ఆయన చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, అంబడికర్ర శ్రీనివాస్‌రావు, కుక్కడపు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ ఎస్‌కే షమి, నారపరాజు సుగుణాకర్ పాల్గొన్నారు.

చిలుకూరులో రాష్ట్రసాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

చిలుకూరులో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న నారాయణరావు

చిలుకూరు, జనవరి 13 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిలుకూరులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎంపీపీ, స్వాతంత్ర సమరయోధుడు దొడ్డా నారాయణరావు శనివారం ప్రారంభించారు. క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నపూర్ణ, సర్పంచ్ కొడారు బాబు, కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని బాబు, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్‌గౌడ్, ఎడవెల్లి పుల్లారావు, సొందుమియా, నరసింహారావు, ముహుదా బేగం, కమిటీ సభ్యులు కొండా వినయ్, ఉదయ్, సురేశ్, మనోహర్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తిరుమలగిరి : మండలంలోని మొండి చింతతండా గ్రామ పంచాయతీలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ లావుడియా మోహన్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో బాలాజీ, మహేశ్, రంజి, వెంకన్న, గోపి, నజీర్, బాబు, రమేశ్ పాల్గొన్నారు.

చెట్లముకుందాపురంలో..

పెన్‌పహాడ్ : మండలంలోని చెట్లముకుందాపురంలో నేతాజీ యువసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గ్రామీణ క్రీడలను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, డీఎంసీఐ జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొండమీద గోవిందరావు ప్రారంభించారు. కబడ్డీ, డ్యాన్స్, బేబీ డ్యాన్స్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాల కృష్ణయ్య, అనంతుల గోపాలకృష్ణ, వీర స్వామి, కృష్ణమూర్తి, వాసా రాములు, యూత్ అధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు.

జెర్సీల అందజేత

నాగారం : మండలంలోని ఈటూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు రూ.45 వేల విలువ గల జెర్సీలను దాత భిక్షపతి సహకారంతో అందజేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు యాల బాబు, బొట్టు సురేశ్, వంగూరి సందీప్, బుడిద గణేశ్, గట్టగళ్ల సుధాకర్, గోపి, అనిల్, ఉదయ్‌కిరణ్, మహేశ్, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

పురస్కారం అందుకుంటున్న ఏఎస్ఐ కిశోర్‌కుమార్

ఏఎస్ఐ కిశోర్‌కుమార్‌కు జాతీయ ప్రతిభా పురస్కారం

బొడ్రాయిబజార్, జనవరి 13 : సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పల్లె కిశోర్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్ సంఘమిత్ర జాతీయ ప్రతిభ పురస్కారం వరించింది. విజయవాడలోని గాంధీనగర్ ఐలాపురం కన్వెన్షన్‌లో తెలుగు సాంస్కృతిక అకాడమి చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి, ఏపీ మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరావు చేతుల మీదుగా శనివారం పురస్కారం అందుకున్నారు. పోలీస్‌గా విధులు నిర్వహిస్తూనే సామాజిక సేవకుడిగా, సంగీత కళాకారుడిగా, వివిధ నాటకాల్లో పాత్రలకు గుర్తింపుగా కిశోర్‌కుమార్‌కు పురస్కారం ప్రదానం చేశారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న వాసవీ క్లబ్ నూతన కమిటీ సభ్యులు

వాసవీ క్లబ్ కోదాడ నూతన కమిటీ

కోదాడ టౌన్, జనవరి 13 : వాసవీ క్లబ్ నూతన కమిటీని శనివారం పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగవీటి నాగరాజు, సెక్రటరీగా చిత్తలూరి భాస్కరరావు, కోశాధికారిగా ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్, కోశాధికారి కలకోట లక్ష్మయ్య, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకటగురుమూర్తి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

గరిడేపల్లి : పొనుగోడు వేణుగోపాలస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మేళ్లచెర్వు, జనవరి 13 : ధనుర్మాస వేడుకల్లో భాగంగా స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి సుప్రభాత సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్ర నామ పారాయణం, అభిషేకాలు, కుంకుమార్చనలు, సప్త హారతులు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ, వరప్రసాదాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : మండలంలోని బండపాలెం శ్రీదేవల్ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి శ్రవణ నక్షత్ర యుక్త మాస కల్యాణం రమణీయంగా జరిపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముడుంబై వేణుగోపాలచార్యులు, నారాయణాచార్యులు, లక్ష్మణాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ఈఓ చలపతి, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, సీతారామచంద్ర స్వామి, కల్మల్‌చెర్వు, గరిడేపల్లిలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు కొనసాగాయి. ఈ సందర్భంగా మహిళలు పూజలు నిర్వహించి 28వ పాశురంను పఠించారు.

ఉండ్రుగొండలో గోదాదేవి కల్యాణం

చివ్వెంల, జనవరి 13 : మండలంలోని ఉండ్రుగొండ గుట్టల్లో కొలువై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదా అమ్మవారి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మహిళలకు చీరెలు పంపిణీ చేసిన వైస్ ఎంపీపీ భవానీ

తిమ్మాపురంలో ముగ్గుల పోటీలు

అర్వపల్లి, జనవరి 13 : మండలంలోని తిమ్మాపురంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీలో పాల్గొన్న 100 మంది మహిళలకు చీరెలను బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ భవాని, రోజారాణి, అనిత, విజయ, రాంబాయమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు దశరథ రామారావు, నాయకులు నిమ్మల లింగయ్య, సదానందం పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో నంబర్ 2 పాఠశాల పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బొడ్రాయిబజార్, జనవరి 13 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నంబర్ 2కు చెందిన 2000-2001 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు శనివారం స్థానిక ఎస్ఆర్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అప్పటి గురువులు లక్ష్మయ్య, సుధీర్‌రెడ్డి, అశోక్‌కుమార్, ఎల్లయ్య, సలీం, కరుణాకర్, రేణుక, పద్మావతి, రమేశ్, నరహరి, పూర్వ విద్యార్థులు బాబుగౌడ్, జయరాజ్, గోవర్ధన్, రమేశ్, శ్రీనివాస్, కళ్యాణి, మంజుల, తైసిన్, సుజాత పాల్గొన్నారు.

మత్స్య సొసైటీ కార్యవర్గంతో గ్రామ పెద్దలు

కొమరబండ మత్స్య సంఘం ఎన్నిక

కోదాడ రూరల్, జనవరి 13 : పట్టణ పరిధి కోమరబండ మత్స్య సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక శనివారం ముగిసింది. పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలో డైరెక్టర్ దేవపంగు వెంకట్ చైర్మన్‌గా, దేవపంగు ముత్తయ్య వైస్ చైర్మన్, కార్యదర్శి వేముల వీరబాబుగౌడ్ విజయం సాధించారు. వారికి నూతన డైరెక్టర్లు కామల్ల వెంకమ్మ, సోందుబి, మాజీ సర్పంచ్ సంపెట రవి గౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ పసుపులేటి రామారావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంపెట ఉపేందర్‌గౌడ్ అభినందనలు తెలిపారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ రాజశ్రీ

దుప్పట్ల పంపిణీ

బొడ్రాయిబజార్, జనవరి 13 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 42వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ నాగార్జున శనివారం వార్డులోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. 200 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉన్నదని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకుడు అంగిరేకుల నాగార్జున, వార్డు నాయకులు శంకర్, సట్ల మధు, మహేశ్, సుధాకర్, పరమేశ్, మల్లయ్య, రాజేశ్, నజియా, నీలిమా, మంజుల, నరేశ్, మధు, రాము, పవన్, ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

210 దేశాల్లో లయన్స్ క్లబ్ సేవలు

- క్లబ్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

నేరేడుచర్ల, జనవరి 13 : ప్రపంచ వ్యాప్తంగా 210 దేశాల్లో 15 లక్షల మంది సభ్యులతో 50 వేల క్లబ్బులను ఏర్పాటు చేసి సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ కార్యక్రమాలు చేపడుతుందని లయన్స్ క్లబ్ నేరేడుచర్ల మండలాధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆర్టీసీ సౌజన్యంతో దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు సైదులు, రంగారెడ్డి, విశ్వానాథం పాల్గొన్నారు.

నేడు గోదా శ్రీనివాస కల్యాణం

బొడ్రాయిబజార్, జనవరి 13 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నెల రోజులుగా జరుగుతున్న దనుర్మాస మహోత్సవాలు ఆదివారం గోదా శ్రీనివాసా కల్యాణంతో ముగియనున్నాయి. సుమారు వెయ్యి మంది దంపతులు కూర్చొని కళ్యాణం జరిపించేలా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ వై.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మునగాల, జనవరి 13 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మాధవరం గ్రామ శివారులో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్ఐ లోకేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన జాల నాగమణి మాధవరం గ్రామంలో కూలి పనులు చేసుకుని రాత్రి రోడ్డు పక్కన ఆటో కోసం నిలబడి ఉన్నది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు ఆమె మీదకు దుసుకెళ్లింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన నాగమణిని 108 అంబులెన్స్ ద్వారా సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె భర్త వీరబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తల్లి మందలించిందని యువతి ఆత్మహత్య

అర్వపల్లి, జనవరి 13 : మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన చింతల పూజిత (17) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం తల్లి మందలించడంతో పూజిత మనస్థాపానికి గురై పురుగుల మందు తాగింది. చికిత్స కోసం సూర్యాపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో చనిపోయింది. పూజ అక్క లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కారు వ్యక్తి మృతి

చివ్వెంల, జనవరి 13 : ట్రాక్టర్‌ను కారు వెనుక నుంచి ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని అక్కలదేవిగూడెం శివారులో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అక్కలదేవిగూడెం గ్రామానికి చెందిన పుట్ట సైదులు (38) పనిపై సూర్యాపేట నుంచి అక్కలదేవిగూడేనికి తన ట్రాక్టర్‌పై వెళ్తున్నాడు. ఖమ్మం వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ పైన ఉన్న సైదులు అమాంతం ఎగిరిపడ్డాడు. ట్రాక్టర్ సైదులు పై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సైదులుకు భార్య, కూతురు, కొడుకు ఉన్నారు.

నడిగూడెం ఎంపీఓ సస్పెషన్

నడిగూడెం, జనవరి 13 : నడిగూడెం ఎంపీఓ లింగారెడ్డిని సస్పెషన్ చేస్తూ అదనపు కలెక్టర్ ప్రియాంక శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విధులకు అటంకం కలిగిస్తున్నాడని పేర్కొంటూ కరివిరాల సర్పంచ్ నీలిమాగాంధీ కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు ఇటీవల గ్రామంలో విచారణ నిర్వహించారు. నివేదికను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ ప్రియాంక ఎంపీఓను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు.

కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, జనవరి 13 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేసి వేద మంత్రోచ్చరణ నడుమ పట్టు వస్త్రాలతో అలంకరించి కల్యాణతంతు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

మఠంపల్లి, జనవరి 13 : రామజన్మభూమి క్షేత్ర తీర్థ ట్రస్ట్ నుంచి వచ్చిన అయోధ్య రాముడి అక్షింతలను శనివారం అల్లీపురం గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు కలశ యాత్రకు